### మరిన్ని భారీ టోర్నమెంట్లు నిర్వహించాలి..వివరాలు 2లో




keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

మంగళవారం 10, జనవరి 2023 పేజీలు 08

## ముగ్గురు సీఎంల చేతుల మీదుగా

# కంటి వెలుగు రెండోదశ

ఖమ్మంలో ప్రారంభించనున్న మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు

ప్రపంచంలోనే అతిపెద్ద నేత్ర పరీక్షా కార్యక్రమంగా కంటివెలుగు రికార్డు

తొలి విడత కార్యక్రమంలో 50 లక్షల మందికి కంటి అద్దాల పంపిణీ..

ఖమ్మంలో భారీ ఏర్పాట్లు..

బీఆర్ఎస్ పథకాలకు ఇక మరింత వెలుగులు పంచే యోచన..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



ఈ నెల 18న నిర్వహించనున్న ఖమ్మం బహిరంగసభలో రెండో విడత కంటివెలుగు కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టనున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద నేత్రపరీక్ష కార్యక్రమాన్ని మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్, కేరళ సీఎం పినరాయి విజయన్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ ఈ కార్య క్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కంటివెలుగు కార్యక్రమం, ఉచితంగా కండ్లద్దాల పంపిణీకి సంబంధించిన విషయా లను వారికి సీఎం కేసీఆర్ వివరించ నున్నారు. ఇప్పటికే ప్రభుత్వం గతంలో నిర్వహిం చిన తొలి విడత కంటి వెలుగు కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంతగా సుమారు 1.54 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 50 లక్షల మందికి కండ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సారి అవసరాన్ని బట్టి దాదాపు 60 లక్షల మందికి కండ్లద్దాలు పంపిణీచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో ఖమ్మంలో మరో మారు కీలక ఘట్టానికి శ్రీకారం చుట్టడానికి ఏర్పాట్లలో ఉన్నారు

## నామ కృషితో

# కరెంట్ కష్టాలకు చెక్

ఖమ్మం బ్యూరో, జనవరి 9, కెరటం న్యూస్



బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు కృషితో ఎర్రుపాలెం మండలం నర్సింహాపురం గ్రామ రైతులు, ప్రజల కరెంట్ కష్టాలు తీరాయి. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయి గత కొంతకాలంగా ఇబ్బందిపడుతున్న రైతులు, గ్రామస్తులు ఈ విషయమై ఎంపీ నామను కలిసి, పరిస్థితి వివరించారు. కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ కాలిపోవడంతో చుట్టు పక్కల గ్రామాల రైతులు. ప్రజలు పడుతున్న అవస్థలను ఈ సందర్భంగా నామ దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీ నామ వెంటనే స్పందించి. ఈ విషయమై జిల్లా విద్యుత్ ఎస్ఇ తో స్వయంగా మాట్లాడారు. కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వల్ల ఆ గ్రామానికి చెందిన రైతులు, ప్రజలు పడరాని పాట్లు పడతున్నారని, వెంటనే స్పందించి, కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో కొత్త దానిని ఏర్పాటు చేయాలని ఎస్ఇని కోరగా, ఆయన సత్వరమే స్పందించి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో స్థానిక సిబ్బంది తాజాగా పాతదాని స్థానంలో కొత్త విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేశారు. దీంతో రైతుల వెతలు తీరినట్లయింది. స్థానిక ప్రజా ప్రతినిధులు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేసి, ఎంపీ నామకు కృతజ్ఞతలు తెలిపారు.రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, సమస్యను సత్వరమే పరిష్కరించిన ఎంపీ నామకు ప్రత్యేకించి అభినందనలు తెలిపారు.

## పలువురి మృతికి

# షర్మిళ పీఏ సంతాపం

నేలకొండపల్లి, కెరటం న్యూస్

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం పలు గ్రామాల్లో మండరాజు పల్లి భూక్య సైదులు నాచేపల్లి చెరువు మాదారం ముప్పిడి వెంకటేశ్వర్లు అబ్దుల్ సలాం చనిపోయిన వారి కుటుంబాన్ని పరామర్శించిన వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిలమ్మ వ్యక్తిగత సహాయకుడు నంద్యాల రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాలేరు నియోజకవర్గ అధికారి ప్రతినిధి పసుపులేటి సైదులు మండల అధ్యక్షుడు రూపుల నాయక్ మండల అధ్యక్షురాలు గుడవర్తి సరూప రాణి బీసీ సెల్ నాయకులు బోయిన ఉపేందర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట భద్రయ్య మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే ఆరిఫ్ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## దళిత లాయర్ దంపతుల దాడిపై

# భగ్గుమన్న ప్రజాసంఘాలు

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఖమ్మంలోని దళిత న్యాయవాద దంపతులపై అగ్రకులానికి చెందిన వ్యక్తి అకారణంగా దాడిచేయడాన్ని నిరశిస్తూ ఆందోళనలు కొనసా గుతున్నాయి. ఇప్పటికే మూడు రోజులుగా వివిధ రకాల నిరసనలు వ్యక్తం చేస్తున్న ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలు, న్యాయవాదుల ఆందోళనలతో ఖమ్మం నగరంలో న్యాయవాద దంపతులకు మద్దతు పెరిగిపోతోంది. కాగా తాజాగా సోమవారం ఖమ్మంలో న్యాయవాద దంపతులకుమద్దతుగా ప్రజాసంఘాలు తమ నిసరసను కొనసాగించాయి. ప్రధానంగా దాడికి పాల్పడిన వారికి అరెస్టు చెయ్యాలంటూ గ్రీవెన్స్ డే లో అదనపు కలెక్టర్‌కు, సి.పి కు వినతి పత్రం అందజేశారు. ఖమ్మం నగరంలో సోమవారం జెడ్పీ సెంటర్ నందు వివిధ కుల ప్రజా సంఘాల నాయకులు దళిత వర్గానికి చెందిన క్రిష్టఫర్, అనురాధ న్యాయవాద దంపతుల పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించి వారి పై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ర్యాలీగా వెళ్లి గ్రీవెన్స్ డే లో జాయింట్ కలెక్టర్ కు మరియు పోలీస్ కమిషనర్ ఆఫీసులో సి.పి కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వివిధ కుల ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ సంఘటన జరిగిన నాటి నుండి నేటి వరకు ముద్దాయులను అరెస్టు చేయలేదని, ఈ కేసులో ఉన్న ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయ్యాలని మరియు 24-12-2022 వ తారీఖున దరఖాస్తు ఇస్తే 4వ తారీఖు దాకే ఎఫ్.ఐ.ఆర్ రిజిస్టర్ చేయ్యటంపై నిర్లక్ష్యం వహించిన ఖమ్మం ఏసీపీని అలాగే వీధిలో ఉన్న 2 టౌన్ సిఐ పై చర్యలు తీసుకోవాలని, న్యాయవాద దంపతులపై దాడిచేసిన వారిని అపార్టుమెంటు నుండి ఖాళీ చేయించి న్యాయవాద కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. స్పెషల్ ఐపీఎస్ అధికారిని నియమించి విచారణ జరిపించి నాన్ బెలబుల్ కేసు నమోదు చేసి తక్షణమే శిక్ష పడేలా చేయాలని విన్నవించారు. ఉద్యమకార్యచరణను ప్రకటించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె వి కృష్ణారావు, గుంటేతి





వీరభద్రం, లింగల రవి, లిక్కి కృష్ణారావు, శ్రీనివాసరెడ్డి, పద్మాచారి, అబ్దుల్ రెహమాన్, నజీమా, ప్రభాకర్, శ్రీను, కిషన్ నాయక్, సతీష్ నాయక్, వినయ్, పెరుగు వెంకటరమణ, ఉపేంద్ర నాయక్, చంద్రశ్రీ, అఖిల్, సుధాకర్, రమ్య, వెంకటేశ్వర్లు, వీరన్న, రాము, రవీంద్ర, నాగలక్ష్మి, రమేష్, రాజు, మంగ, దాస్ మహారాజ్, బద్రు నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### సావిత్రిబాయి పూలే జయంతిని

# జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి






**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ఆదర్శ మహిళ, స్త్రీ జనోద్ధరణ కోసం విశేషంగా కృషి చేసిన భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రావెళ్ళ .లక్ష్మీకాంతం, టియస్ యుటియఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు జిల్లా ఉపాధ్యక్షులు షమి అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల అభినందన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య కోసం విశేష కృషి చేశారని దానికోసం సమాజంలో ఆనాడు అనేక అవమానాలను ఎదుర్కొన్నారని,అయినప్పటికి పాఠశాలలు స్థాపించి స్త్రీ విద్యకోసం కృషి చేశారని, నేటి తరం మహిళా ఉపాధ్యాయులు వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజ అభ్యున్నతి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రావెళ్ళ లక్ష్మీకాంతం సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈనెల 13, 14 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఐదవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ గోడపత్రికలను, చీరలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ మహాసభలను కేరళ మాజీ ఆరోగ్య శాఖ మంత్రి కేకే శైలజ టీచర్ ప్రారంభిస్తారని , ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరవుతారని, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె నాగేశ్వర్, ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి తదితరులు పాల్గొంటారని కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్రి.వెంకన్న, షేక్ రంజాన్, సురేష్, నాగేశ్వరరావు, రాందాస్, సతీష్, రోజా, లక్ష్మీ కుమారి, లక్ష్మి, నర్మద, విజయలక్ష్మి, మంగీలాల్, నరసింహారావు, రమణ ,నవీన్ కుమార్, పాల్గొన్నారు.

# 6కె రన్ గ్రాండ్ సక్సెస్...




**శ్యామ్, కెరటం న్యూస్, కొత్తగూడెం**

సెయింట్ జోసెఫ్ హై స్కూల్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం నిర్వహించిన 6కే రన్ విజయవంతమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ జి.వినీత్, కొత్తగూడెం డిఎస్పి టార్చ్ వెలిగించి స్కూల్ ఫ్లాగ్ ఊపి 6కె రన్ ను ప్రారంభించారు. ఈ 6కె రన్ కి జిల్లా నలుమూల నుంచి క్రీడాకారులు ,స్కూల్ పూర్వ విద్యార్థులు, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు, వివిధ స్కూల్ నుంచి 500 మంది వరకు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ 6కె రన్ ని విజయవంతం చేశారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి జిఎం పర్సనల్అండ్ ఆర్.సి కే బసవయ్య చేతుల మీదుగా 6కె రన్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అన్ని టౌన్ లో సీఐ, ఎస్ఐలకు పోలీస్ యంత్రాంగానికి, సింగరేణి యాజమాన్యానికి, అటవీ శాఖకు, పత్రికా సోదరులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు, వివిధ స్కూల్ నుంచి విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులు, సెయింట్ జోసెఫ్ ప్రస్తుత విద్యార్థిని విద్యార్థులు 6కె రన్ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు, క్రీడాకారులకు సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ప్రిన్సిపల్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గౌతమ్ పారేకర్, కృపాకర్, సాయి కృష్ణ, డాక్టర్ మాలతి డాక్టర్ రోజా కిరణ్ ఎల్ జె ప్రవీణ్, పిఈటి కవిత, స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్, బ్రదర్ శౌ రెడ్డి పాల్గొన్నారు.






### దుర్గ విరించి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**ఖమ్మం, కెరటం న్యూస్**

ఆదివారం స్థానిక బాలాజీ నగర్, లెనిన్ నగర్ లో గల దుర్గ విరించి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా స్పెషలిస్ట్ డాక్టర్ల పర్యవేక్షణ లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ దుర్గ విరించి మల్టీ స్పెషలిటీ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా రెండు బ్రాంచి లలో ఈ వైద్య క్యాంపు ను నిర్వహించినట్లు తెలిపారు.వైద్య శిబిరం నకు మంచి స్పందన లభించినట్లు తెలిపారు.దీంతో పాటు మెడికల్ క్యాంపు కి హాజరు అయిన వారు వివిధ రకలైన వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వారిలో ప్రతి ఒక్కరికి బీపీ, షూగర్, ఈసీజీ, గుండె సబంధిత పరీక్షలు, అన్ని రకాల వైద్య సేవలు అతి తక్కువ ఖర్చు తో అందజేశామని చెప్పారు. దాదాపు వంద మందికి పరీక్షలు అందించడంతో పాటు అవసరమైన అన్ని పరీక్షలు చేశామని వివరించారు.కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో



ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఒమిక్రాన్ వేరియంట్ మన దరిదాపులకు రాకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని కోరారు.ప్రజలకు ప్రతి సంవత్సరం హాస్పిటల్ వార్షికోత్సవం సందర్భంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ చైర్మన్ దేవీ కిరణ్, న్యూరో సర్జన్ డాక్టర్ జగదీశ్, ఎండీ డాక్టర్ కృష్ణ సాగర్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ కార్తీక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ నాయకుల అత్యుత్సాహం సరికాదు

**రఘునాథ పాలెం, కెరటం న్యూస్**

మండల పరిధిలోని జింకల తండా, మల్లేపల్లి గ్రామాల్లో మంత్రి పర్యటన ఉందంటూ, మంత్రి గారు సీపీఎం జెండాలు కనబడొదన్నారని డిసెంబర్ 29 బహిరంగ సభ సందర్భంగా సీపీఎం కట్టిన జెండాలను వెంటనే వాటిని తొలగించాలని లేకపోతే మీ సంగతి చూస్తామటూ టిఆర్ఎస్ నాయకులు శనివారం నాడు సిపిఎం గ్రామ నాయకులను బెదిరించడమే కాక ఆదివారం జండాలు, తోరణాలు తొలగింపు పూనుకోవడం హేమమైన చర్య అన్ని సిపిఎం రఘునాధపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి ఒక్క ప్రకటన లో అన్నారు. టిఆర్ఎస్ నాయకుల అప్రజాస్వామిక పద్ధతిని ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి వైఖరి సరైంది కాదని క్రింది స్థాయి టిఆర్ఎస్ నాయకులు వ్యవహార శైలి మార్చుకోవాలని వారన్నారు. సిపిఎం నాయకులు బెదిరిస్తూ మంత్రి పేరును ఉపయోగిస్తున్నారని వారు అన్నారు. జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పందించాలన్నారు. మంత్రి పేరు చెబుతూ అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ సిపిఎం నాయకులను బెదిరిస్తున్న వారి పట్ల జిల్లా మంత్రి చర్యలు తీసుకోవాలన్నారు.

### గంగుల మల్లయ్య స్మృతికి

# ఘన నివాళులు

**ఖమ్మం, కెరటం న్యూస్**

గంగుల మల్లయ్య ఐదో రోజు కార్యానికి హాజరై నివాళ్లు అర్పించిన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యులు రవిచంద్ర, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తదితరులు నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ తండ్రి స్వర్గీయ గంగుల మల్లయ్య దివ్య స్మృతి క్రమంలో భాగంగా కరీంనగర్ లోని వారి నివాసంలో వారి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించడం మైనది. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు గంగుల కమలాకర్ గారికి, వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారు, రాజ్యసభ సభ్యులు రవిచంద్ర, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు, ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మరియు ఇతర ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ ప్రగడాల సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వారి వెంట డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, భద్రాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేంద్ర, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ జె సి కృష్ణ, జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర్లు, పసుపులేటి రామ్మోహన్ రావు, పోట్ల శ్రీనివాస్, ముల్లపాటి సీతారాములు, రాయల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### ఖమ్మంలో బాలయ్య ఫ్యాన్స్

# భారీ ర్యాలీ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జనవరి 12 వ తేదీన విడుదల కాబోతున్న నందమూరి బాలకృష్ణ గారి 107వ చిత్రం వీర సింహారెడ్డి సినిమా విజయాన్ని కాంక్షిస్తూ నందమూరి యువసేన ఖమ్మం నల్లమల రంజిత్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర్నుంచి ప్రారంభమై రోటరీ నగర్, జడ్పీ సెంటర్, పాత బస్టాండ్, కాలవొడ్డు, గాంధీ చౌక్, చర్చి కాంపౌండ్ కమాన్ బజార్, సరిత క్లినిక్ గట్టయ్య సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నల్లమల రంజిత్ మాట్లాడుతూ నైజాం ఏరియాకి గుత్తేదారు డిస్ట్రిబ్యూటర్ గా ఉన్నటువంటి దిల్ రాజు తన స్వార్ధ ప్రయోజనాల కోసం తనకి డిస్ట్రిబ్యూషన్ ఇవ్వలేదని అగ్ర హీరోల సినిమాలకు థియేటర్లు లేక థియేటర్ల యజమానులని బెదిరిస్తూ థియేటర్లు లేకుండా అడ్డుపడుతున్నాడు.. ఈ చర్యకు ప్రతి చర్య కంపల్సరీ ఉంటుంది, దీనికి దిల్ రాజు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి నల్లమ రంజిత్ హెచ్చరించాడు.... సినిమా పరిశ్రమ అనేది ఒక వ్యక్తికి సంబంధించిన కాదు.. కొన్ని లక్షల కుటుంబాలు ఈ సినిమా పరిశ్రమని నమ్ముకుని 80 సంవత్సరాల నుంచి జీవనం కొనసాగిస్తుంటే దిల్ రాజ అనే వ్యక్తి ఏకచత్రాధిపత్యం గా తన గుప్పిట్లోకి తీసుకోవాలి అనుకోవడం ఒక మూర్కత్వంగా భావిస్తున్నామని తెలియజేస్తున్నాం... ఈ కార్యక్రమంలో. నున్న నవీన్ చంద్రశేఖర్ మధు తారక్ చంద్రశేఖర్ ఆజాద్ గోపి సానబోయిన శీను, మందపల్లి కోటి నల్లమల్ల గోపీనాథ్, నల్లమల వేణు, బాలాజీ గుప్తా, సతీష్, అభి, వజీర్, బోస్ యాదవ్, హరి సతీష్ చారి మరియు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.



## ఖమ్మం కీర్తిని ఖండాంతరాలకు చాటిన

# ఖమ్మం ప్రీమియర్ లీగ్

### కేపీఎల్‌పై ప్రశంసలు కురిపించిన కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ



KPL
KHAMMAM PREMIER LEAGUE
Sponsored by

**ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్**

ఖమ్మం కీర్తిని ఖండాంతరాలకు చాటి చెప్పేలా కేపీఎల్ నిర్వహణను విజయ వంతంగా నిర్వహించడం ఉమ్మడి జిల్లా ప్రజలకు గర్వకారణమని ఏడో డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ కీర్తించారు. ఖమ్మం ప్రీమియర్ లీగ్ ఐదవ రోజు ఆటలను ఏడవ వార్డు కార్పొరేటర్ బిజెపి దొంగల సత్యనారాయణ దొడ్డ అరుణ కొలిపాక శ్రీదేవి బిజెపి సోషల్ మీడియా నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడవ వార్డు కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో సర్దార్ పటేల్ ఖమ్మం ప్రీమియర్ లీగ్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత క్రీడలను ఈ యొక్క కమిటీ ద్వారా నిర్వహించాలని దానికి అవసరమైన సహాయ సహకారాలు మా బిజెపి పార్టీ ద్వారా ఎప్పుడు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు దొడ్డ అరుణ, తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా లీగల్ కో కన్వీనర్ కొలిపాక శ్రీదేవి బిజెపి మహిళా నాయకురాలు నీలిమ, ఖమ్మం ప్రీమియర్ లీగ్ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్, ఖమ్మం ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ నిర్వాహక కార్యదర్శి మహమ్మద్ మతిన్, టోర్నమెంట్ డైరెక్టర్లు ఆర్యన్ సందీప్, నరేష్, ఖమ్మం ప్రీమియర్ లీగ్ నిర్వాహణ కమిటీ సభ్యులు టేబుల్ టెన్నిస్ కోచ్ ఓలేటి సాంబమూర్తి, నిర్వహణ కార్యవర్గ సభ్యులు వెంకటప్రసాద్, సలీం, వీరేష్ గౌడ్ రాజస్థాన్ మార్బల్స్ అధినేత బావారీ గుర్జార్ కార్ ఇన్ అధినేత నసీం, శోభన్ లు పాల్గొన్నారు.

అంతకుముందు జరిగిన కార్యక్రమంలో నగర ఏడవ వార్డ్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ శ్రీమతి దొడ్డ అరుణ కొలిపాక శ్రీదేవి నీలిమ, హిమాచల్ ప్రదేశ్ మరియు జమ్మూ అండ్ కాశ్మీర్ జట్ల మధ్య మాచ్ ని టాస్ వేసి ప్రారంభించారు. మొదటిగా జరిగిన మ్యాచ్లో హిమాచల్ ప్రదేశ్ పై జమ్మూ అండ్ కాశ్మీర్ గెలిచింది మొదట బ్యాటింగ్ చేసిన హిమాచల్ ప్రదేశ్ 19.3 ఓవర్లలో 146 పరుగులు చేసి ఆలౌట్ అయింది తర్వాత బ్యాటింగ్ చేసిన జుమ్మూ అండ్ కాశ్మీర్ 17.3 ఓవర్లలో విజయ లక్ష్యాన్ని సాధించారు జమ్మూ కాశ్మీర్ గెలుపులో రాజేందర్ రాజు 62 పరుగులు మూడు వికెట్లు సాధించి విజయంలో కీలకపాత్ర వహించారు. రెండో మ్యాచ్లో ఖమ్మం ప్రీమియర్ లీగ్ జట్టు పైన పంజాబ్ 32 పరుగులు తేడాతో గెలిచింది టి సి ఏ జట్టు టాస్ గెలిచి పంజాబ్ కీ బ్యాటింగ్ ఇచ్చారు. పంజాబ్ బ్యాటింగ్ 111 పరుగులు చేశారు. టీసీఏ జట్టు 79 పరుగులకు ఆల్ ఔట్ అయ్యారు.





## పోడు సాగుదారులకు హక్కుపత్రాలివ్వాలి




**రఘునాథపాలెం, కెరటం న్యూస్**

పోడు సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) రఘునాథ పాలెం మండల కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని గణేశ్వరం గ్రామంలో పోడు భూముల్లో నిలుచొని ప్లేకార్డ్స్ తో నిరసన తెలియజేశారు. అనంతరం ఎస్. నవీన్ రెడ్డి మాట్లాడుతూ సీపీఎం పార్టీ చొరవ మరియు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాల ఫలితంగా దరఖాస్తులు తీసుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములను 2018 వరకు సాగులో ఉన్న వారికి దరఖాస్తు చేసుకున్న వారందరికీ హక్కు కల్పిస్తామని కెసిఆర్ పేర్కొన్నారని గుర్తు చేశారు. సర్వే నిర్వహించి నెలలు గడుస్తున్న నేటికీ హక్కు పత్రాలు ఇవ్వలేదని వారు విమర్శించారు. తక్షణమే సర్వే పూర్తయిన రైతులందరికీ హక్కుపత్రాలు మంజూరు చేసి కేసీఆర్ ప్రభుత్వం మాట నిలుపుకోవాలన్నారు. అనేక సంవత్సరాలుగా పోడు భూమిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న బీసీలకు హక్కు పత్రాలు ఇవ్వాలని అన్నారు. మండలంలో తిరస్కరణకు గురైన దరఖాస్తులను రీ సర్వే నిర్వహించి రైతులకు న్యాయం జరిగేటట్టు చూడాలని వారన్నారు. గ్రామంలో ఉండే గిరిజనులు, పేదలకు, సామూహిక అవసరాల కోసం అటవీ భూములను కేటాయించాలని చట్టం. చెపుతోంది, కానీ అందుకు విరుద్ధంగా ఇంటిస్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్ళకు స్థలాలు ఇవ్వాలని పెట్టుకున్న దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. గిరి వికాస్ కింద హక్కు పత్రాలున్న భూములలో మంజూరైన బోర్లు, విద్యుత్ సౌకర్యాలను సైతం తిరస్కరిస్తున్నారన్నారు. తక్షణమే పోడు భూముల సమస్యకు పరిష్కారం చూపకపోతే భవిష్యత్తులో రైతులందుని కూడా పెట్టి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఇమామ్, సీపీఐ(ఎం) నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, కూచిపూడి నరేష్, తిరుపయ్య, శ్రీనివాస్, వెంకన్న, రామకృష్ణ, భద్రు పాల్గొన్నారు.

## పోడు భూముల దరఖాస్తులకు

# హక్కుపత్రాలు ఇవ్వాలి



**హైదరాబాద్, కెరటం న్యూస్ ప్రతినిధి**

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభల్లో ఆమోదం పొందిన బంజారాహిల్స్ లోని మంత్రి క్వార్టర్స్‌లో గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను తెలంగాణ గిరిజన సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రతినిధి బృందం కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా తిరస్కరించిన దరఖాస్తులను పునర్ పరిశీలించాలనీ, గ్రామసభల్లో అనుమతి పొందిన దరఖాస్తులన్నిటికీ తక్షణ హక్కు పత్రాలు ఇవ్వాలని, శాటిలైట్ మ్యాపుల పేరుతో ఇష్టారాజ్యంగా పో దరఖాస్తులను తిరస్కరిస్తున్న అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని, గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ విన్నవించారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణగిరిజన సంఘం(టీజీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధిరావత్ రవి నాయక్, భూక్యా వీరభద్రం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బందారు రవి కుమార్, కారం పుల్లయ్య,సుడి కృష్ణా రెడ్డి తదితరులు ఉన్నారు. మెమరాండం లోని అంశాలను పరిశీలిస్తే... రాష్ట్రంలో గత మూడు నెలలుగా పోడు భూముల దరఖాస్తులపై సర్వేలు ,హక్కుల గుర్తింపుకు గ్రామసభల నిర్వహణ ప్రక్రియ జరుగుతున్నది. అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం కాకుండా అటవీశాఖ తన సొంత నిబంధనలను పెట్టి వేలాది దరఖాస్తులను తిరస్కరణకు గురి చేస్తున్నది. పోడు భూములకు హక్కులు వస్తాయని ఆశతో ఎదురుచూస్తున్న గిరిజనులు పేదలకు తీరని అన్యాయం జరిగే ప్రమాదం ఉన్నది. రాష్ట్రంలో 4.13 లక్షల మంది పోడు రైతులు 12.5 లక్షల ఎకరాల పోడు భూములపై హక్కులు కావాలని దరఖాస్తు పెట్టుకున్నారు. క్షేత్రస్థాయిలో మాకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం కేవలం లక్ష మందికి మాత్రమే అంగీకరించి మిగిలిన 3.13 లక్షల మంది దరఖాస్తులను తిరస్కరిస్తున్నట్లు తెలుస్తున్నది. ఖమ్మం జిల్లాలో 43 వేల దరఖాస్తులకు గాను 8వేలు, ములుగు జిల్లాలో 33,960 దరఖాస్తులకు గాను 2,292, నల్లగొండ జిల్లాలో 2046కు గాను 1500, అదిలాబాదులో 241 గాను 3000, నాగర్ కర్నూలు జిల్లా లో 12,500 కు గాను కేవలం 375 దరఖాస్తులను మాత్రమే అంగీకరించి మిగిలినవి తిరస్కరించారు. ఇవి కేవలం కొన్ని జిల్లాల సమాచారం మాత్రమే అన్ని జిల్లాల్లో ఎటువంటి పరిస్థితి నెలకొన్నది. ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే తరతరాలుగా పోడు భూములు నమ్ముకొని జీవిస్తున్న గిరిజనులకు తీరని అన్యాయం జరిగే ప్రమాదం ఉన్నది. చట్టం అమలులో గిరిజన సంక్షేమ శాఖ నోడల్ ఏజెన్సీగా నిర్వహించాల్సిన పాత్ర చాలా పరిమితంగా ఉన్నది. జిల్లాల స్థాయిలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పూర్తిగా చేతులెత్తేశారు. దీనివలన అటవీశాఖ చట్టాన్ని పూర్తిగా తమ చేతుల్లోకి తీసుకొని ఇష్టారాజ్యంగా పోడు రైతులు పెట్టుకున్న దరఖాస్తులను కారణాలు కూడా తెలపకుండా తిరస్కరిస్తున్నారు. పై కమిటీకి అప్పీలు కు వెళ్లే అవకాశం కూడా లేకుండా అటవీ శాఖ వ్యవహరిస్తున్నది. అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం 15 రకాల ఆధారాలను పరిగణలోకి తీసుకోవాలని ఉన్న కేవలం శాటిలైట్ మ్యాపులు ఆధారంగానే సర్వేలు చేసి హద్దులను గుర్తిస్తున్నారు. గ్రామంలో వయసులో పెద్దవాళ్లుగా ఉన్న వాళ్ళ తీర్మానాలు తీసుకోవాలని చట్టం చెబుతున్న కనీసం పరిగణించట్లేదు. గత ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం పేరుతో గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములను బలవంతంగా లాక్కున్నది. అందులో మొక్కలు నాటారు. చట్టం ప్రకారం ఈ భూముల్లో కూడా ఆధారాలు చెబితే సర్వే చేసి హక్కులు కల్పించాల్సి ఉంటుంది. కానీ అటివిశాఖ మొక్కలు నాటామని పేరుతో పోడు రైతులు పెట్టుకున్న మొత్తం దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. గిరిజనేతర పేదలకు ఒక్క ఎకరా పై కూడా హక్కులు ఇవ్వమని దరఖాస్తులను తిరస్కరించడం చట్టంలో ఉన్న నిబంధనలకు పూర్తి విరుద్ధం. కొన్ని జిల్లాల్లో గ్రామ కార్యదర్శులు తప్పిదాల వలన హక్కు పత్రాలు కూడా ఇవ్వలేదు. అదేవిధంగా ఇచ్చిన హక్కు పత్రాలను సైతం ఆన్లైన్లో పేర్లు ఎక్కించకుండా చేశారు. వీటి వలన సర్వేలకు కూడా నోచుకోలేదు. చట్టం ప్రకారం గ్రామసభ నిర్వహించి సబ్ డివిజనల్ కమిటీకి దరఖాస్తులను పంపాల్సి ఉండగా ఎక్కువ జిల్లాల్లో గ్రామ సభలే నిర్వహించకుండా అటవీ అధికారి ,గ్రామ కార్యదర్శి ఇద్దరు ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని పై కమిటీలకు పంపారు. వాస్తవ సాగుదారులకు హక్కులు రాకుండా చేశారు. ఒక గిరిజన పోడు రైతు వాస్తవ సాగులో ఉన్న భూమిని మొత్తం సర్వే చేయకుండా ఎకరం అరేకరం కు మాత్రమే సర్వే చేసారు. 5 ఎకరాలు సాగులో ఉంటే గత ప్రభుత్వం ఒక ఎకరా పోడు భూమికి హక్కు పత్రం ఇచ్చిందనే పేరుతో ఇప్పుడు హక్కు ఇవ్వమని అధికారులు చెప్తున్నారు. ఒక పోడు రైతు కు 10 ఎకరాల లోపు హక్కులు కల్పించాలని చట్టంలో పేర్కొన్న నిబంధనలను పూర్తిగా కాలరాస్తున్నారు. గ్రామంలో ఇంటి స్థలాలు ,డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు స్థలాలు, లింకు రోడ్లు ,గిరి వికాస్ కింద పోడు హక్కు పత్రాలున్న భూములలో మంజూరైన బోర్లు, విద్యుత్ సౌకర్యాలను సైతం అధికారులు మంజూరు కాకుండా అడ్డుపడుతున్నారు. పోడు భూములను సాగు చేస్తున్న గిరిజనులపై అటవీ అధికారులు దాడులు చేసి అక్రమ కేసులు పెట్టి హింసిస్తున్నారు. పోడు భూముల సమస్య పరిష్కారించాలని, గిరిజనులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు.

# దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలి



**చింతకాని, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలో సోమవారం జెడ్పీ సెంటర్ నందు వివిధ కుల ప్రజా సంఘాల నాయకులు దళిత వర్గానికి చెందిన క్రిష్టఫర్ , అనురాధ న్యాయవాద దంపతుల పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించి వారి పై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ర్యాలీగా వెళ్లి గ్రీవెన్స్ డే లో జాయింట్ కలెక్టర్ కు మరియు పోలీస్ కమిషనర్ ఆఫీసులో సి.పి కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వివిధ కుల ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ సంఘటన జరిగిన నాటి నుండి నేటి వరకు ముద్దాయులను అరెస్టు చేయలేదని, ఈ కేసులో ఉన్న ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయ్యాలని మరియు 24తేదీన దరఖాస్తు ఇస్తే 4వ తారీఖు దాకే ఎఫ్.ఐ.ఆర్ రిజిస్టర్ చేయ్యటంపై నిర్లక్ష్యం వహించిన ఖమ్మం ఏసీపీని అలాగే వీడ్లో ఉన్న 2టౌన్ సిఐ పై చర్యలు తీసుకోవాలని, న్యాయవాదదంపతులపై దాడిచేసినవారిని అపార్టుమెంటు నుండిఖాళీచేయించి అక్కడశాంతియుత వాతవరణమును నెలకొల్పాలని అలాగే న్యాయవాద కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. స్పెషల్ ఐపీఎస్ అధికారిని నియమించి విచారణ జరిపించి నాన్ బెలబుల్ కేసు నమోదు చేసి తక్షణమే శిక్షపడేలా చేయాలని విన్నవించారు. లేనిపక్షంలో ఉద్యమకార్యచరణను ప్రకటించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె వి కృష్ణారావు, గుంటేటి వీరభద్రం, లింగల రవి, బద్రు నాయక్, లిక్కి కృష్ణారావు, శ్రీనివాసరెడ్డి, పద్మాచారి, అబ్దుల్ రెహమాన్, నజీమా, ప్రభాకర్, శ్రీను, కిషన్ నాయక్, సతీష్ నాయక్ , వినయ్, పెరుగు వెంకటరమణ, ఉపేంద్ర నాయక్, చంద్రశ్రీ, అఖిల్, సుధాకర్, రమ్య, వెంకటేశ్వర్లు, వీరన్న , రాము, రవీంద్ర, నాగలక్ష్మి, రమేష్ , రాజు , మంగ , దాస్ మహారాజ్ , భాస్కర్ పాల్గొన్నారు.

# ఉద్యానవన శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరణ

**ఖమ్మం, కెరటం న్యూస్**

ఉద్యానవన శాఖకు సంబంధించిన 2023 సంవత్సర క్యాలెండర్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి సోమవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారిణి శిరీష, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.



## స్వచ్ఛ గురుకుల్ డ్రైవ్ విజేతలకు
# చెక్కులను అందజేసిన అదనపు కలెక్టర్ స్నేహలత



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

స్వచ్ఛ గురుకుల్ డ్రైవ్ లో విజేతలకు సోమవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి నగదు బహుమతులు సంబంధించి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సెప్టెంబర్, 2022 మొదటి వారంలో స్వచ్ఛ గురుకుల్ డ్రైవ్ వారోత్సవాలు చేపట్టినట్లు, ఇందులో చురుకుగా పాల్గొని, స్వచ్ఛ గురుకులాలుగా మార్చిన వారికి నగదు బహుమతులు ఆందజేసినట్లు తెలిపారు. ప్రధమ బహుమతిగా రూ. 20 వేల ను టీఎస్ డబ్ల్యుఆర్ఎస్ జూనియర్ కళాశాల, అడవిమల్లెలకు, రెండవ బహుమతిగా రూ. 15 వేలు డా. బీఆర్. అంబేద్కర్ కళాశాల, ఎన్ఎస్పి క్యాంపు నకు, .మూడో బహుమతిగా రూ. 10 వేలు టీఎస్ డబ్ల్యుఆర్ఎస్ జూనియర్ కళాశాల, దానవాయిగూడెం లు గెల్చుకున్నట్లు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్సీఓ కె. ప్రత్యూష, అడవిమల్లెల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. రాజ్యలక్ష్మి, అంబేద్కర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. జ్యోతి, దానవాయిగూడెం కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. నిరూపమ తదితరులు పాల్గొన్నారు.



## తల్లాడ మండలంలో పొంగులేటి పర్యటన

# పొంగులేటి నరోత్తమరెడ్డికి ఘన నివాళి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

**తల్లాడ :** ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తల్లాడ మండలంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని మల్లారం, అంజనాపురం, తెలగారం గ్రామాలను సందర్శించి పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థికసాయాలను కూడా అందజేశారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, రాయల చిన్న పుల్లయ్య, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, తాళ్ల జోసెఫ్, పొన్నం కృష్ణయ్య, గొడుగునూరి లక్ష్మిరెడ్డి, గొడుగునూరి శ్రీనివాసరెడ్డి, రెడ్డెం వీరనరసింహారెడ్డి, గణేశుల రవి, పోట్రు శ్రీను, మాజీ జెడ్పీటీసీ కంచెపోగు వెంకటేశ్వర్లు, అయిలూరి రాజశేఖర్ రెడ్డి, వజ్రాల నరసింహారెడ్డి, వేంశెట్టి నాగన్న తదితరులు ఉ న్నారు.

**పొంగులేటి నరోత్తమరెడ్డికి ఘన నివాళి**

**కల్లూరు:** కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో ఇటీవల అకాల మృతి చెందిన పొంగులేటి నరోత్తమ రెడ్డి దశదిన కర్మలో ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. సోదరుడు నరోత్తమ రెడ్డి లోటు తీర్చలేనిదని ఈ సందర్భంగా పొంగులేటి పేర్కొన్నారు. పొంగులేటితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా నరోత్తమరెడ్డి చిత్రపటానికి నివాళ్లర్పించారు

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన**

**ఖమ్మం/భద్రాద్రి కొత్తగూడెం :** ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తల్లాడ మండలంలోని మల్లారం, అంజనాపురం, తెలగారం గ్రామాలు, కల్లూరు మండలంలోని నారాయణపురం, సత్తుపల్లి మండలంలోని రామానగరం, దమ్మపేట మండలంలోని నాచారం, చంద్రుగొండ మండలంలోని మద్దుకూరు, రవికంపాడు, వేంసూరు మండలంలోని చౌడవరం, యర్రగుంటపాడు, భీమవరం తదితర గ్రామాలను సందర్శించారు. ఇటీవల మృతిచెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించారు.ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. పలు శు భకార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు.







## కరాటే పోటీలలో స్వర్ణ పతకం సాధించిన
# షైన్ ఇండియా స్కూల్ విద్యార్థినులు




**ఖమ్మం, కెరటం న్యూస్**

దక్షణ భారత దేశ స్థాయిలో(సౌత్ ఇండియా లెవల్) బెంగళూర్ లో జనవరి-7,8 తేదీలలో జరిగిన కరాటే పోటీలలో (కటా-వ్యక్తిగత విభాగంలో) స్వర్ణ పతకం సాధించిన షైన్ ఇండియా స్కూల్ విద్యార్థిని కంటమనేని సాయి శ్రీలలితను సోమవారం అభినందించిన షైన్ ఇండియా స్కూల్ సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ తాళ్లూరి ఉషారాణి. ఈ సందర్భంగా షైన్ ఇండియా స్కూల్ చైర్మన్ తాళ్లూరి సృజన్ కుమార్,కరస్పాండెంట్ తాళ్లూరి ఉషారాణి మాట్లాడుతూ తమ పాఠశాలలో పిల్లలకు చదువుతో పాటు సహపాట్య కార్యక్రమాలైన కరాటే,డాన్స్,డ్రాయింగ్,ఆర్ట్స్ క్రాఫ్ట్స్, ఆటలు, క్రీడలు మొదలైన వాటికి ప్రాధాన్యత ఇస్తున్నామని,కేవలం చదువు ద్వారానే పిల్లలలో సమగ్ర మూర్తిమత్వ అభివృద్ధి జరగదని,చదువుతో పాటు ఈ సహపాట్య కార్యక్రమాలు పిల్లల సంపూర్ణ అభివృద్ధికి తోడ్పడతాయని,ప్రస్థుత ఆధునిక కాలంలో తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువు గురించి మాత్రమే ఆలోచిస్తున్నారని,చదువుతో పాటు పిల్లలకు ఆసక్తి కలిగిన మరికొన్ని రంగాలలో వారిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తద్వారానే సమగ్ర, సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.

# దళిత బంధుతో దళితులు ఆర్థికంగా ఎదగాలి..కొండబాల



**చింతకాని, కెరటం న్యూస్**

దళితబంధుతో ఆర్థిక స్వావలంబన సాధించాలి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావునవ తెలంగాణ చింతకాని దళిత బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని రాష్ట్రవిత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు లబ్ధిదారులకు సూచించారు దళిత బందు పథకంలో చింతకాని మండలం గాంధీనగర్ కాలనీ గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన మెడికల్‌షాప్‌ను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండబాల మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.లబ్ధిదారులు అందరు యూనిట్లను దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదిగి కుటుంబాల్లో, జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కాళంగి లలిత, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య , జడ్.పీ.టి.సి కిషోర్, వైస్ ఎంపిపీ గురిజాల హనుమంతరావు, బారాస మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, ఎస్సి కార్పొరేషన్ ఈడి ఏలూరి శ్రీనివాసరావు, ఎంపివో మల్లెల రవీంద్ర ప్రసాద్, నాగులవంచ సహకార సంఘం డైరెక్టర్ వంకయలపాటి లచ్చయ్య, కాళంగి డేవిడ్ పాల్గొన్నారు.

# హైవే బ్రిడ్జి నిర్మాణ పనులను అడ్డుకున్న గువ్వలగూడెం దళితులు

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

మండలంలోని గువ్వలగూడెం గ్రామ సమీపంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న హైవే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులను సోమవారం గ్రామానికి చెందిన దళితులు అడ్డుకున్నారు. పనులు జరుగుతున్న ప్రదేశంలో గ్రామ దళితులకు చెందిన ముత్యాలమ్మ ఆలయం ఉంది. తాము అనాదిగా ముత్యాలమ్మ తల్లిని పూజించుకుంటూ వస్తున్నామని నేడు తమ ఆలయం హైవే పనుల మూలంగా కోల్పోతున్నామన్నారు. తాము కోరిన కోరికలు తీర్చే తల్లిగా నిత్య పూజలు అందుకుంటున్న ముత్యాలమ్మ తల్లి ఆలయాన్ని వేరొక చోట నిర్మాణం చేసిన తదుపరి మాత్రమే హైవే నిర్మాణ పనులు కొనసాగించాలని పట్టుబట్టారు. లేనియెడల పనులు జరగకుండా అడ్డుకుంటామంటూ ఆందోళనకు దిగారు. ఇదే సందర్భంలో అక్కడి కొంతమంది మహిళలకు అమ్మవారు ఆవహించి పూనకాలుతో ఊగిపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు వంగూరి ఆనందరావు మాదిగ అక్కడకు చేరుకొని దళితులతో మాట్లాడి స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు.



జరిగిన విషయాన్ని తహసీల్దార్ ధారా ప్రసాదు కు వివరించి ఆలయ నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. స్పందించిన తహసిల్దార్ పై అధికారులతో మాట్లాడి ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గువ్వలగూడెం గ్రామ దళిత మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందించిన
# కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఉన్నం రాజశేఖర్

**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్**



తిరుమలయపాలెం మండలంలోని అజ్మీర్ తండకు చెందిన బర్మావత్ బుచ్చి ఇటీవల మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకుడు ఉన్నం రాజశేఖర్ తన విశాల సహృదయంతో స్పందించి తన అనుచరులతో 25 కేజీల బియ్యాని అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్యుఐ జిల్లా ఉపాధ్యక్షులు జి మోహన్ నాయక్ యూత్ కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ బత్తుల రమేష్ యూత్ కాంగ్రెస్ మండల నాయకులు అజ్మీర మోహన్ బర్మవత్‌కృష్ణ నాగేంద్రబాబు నాగుల్‌మీరా చందు పాల్గొన్నారు.

## ముస్తాబైన ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్
# 18న ప్రారంభించనున్న సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

అధునాతన సౌకర్యాలు, సకల హంగులతో నిర్మిస్తున్న ఖమ్మం 'సమీకృత కలెక్టరేట్' ప్రారంభానికి ముస్తాబైంది. ఈనెల 18వ తేదీన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతులమీదుగా ప్రారంభంకానుంది. వైరా ప్రధాన రహదారి వీ వెంకటాయపాలెం వద్ద 20.10 ఎకరాల విస్తీర్ణంలో రూ.53.20 కోట్ల వ్యయంతో నిర్మించారు. 2017లోనే పనులు ప్రారంభమైనప్పటికీ కొన్ని అవాంతరాలు ఎదురయ్యాయి. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో వాటన్నింటినీ అధిగమించి పనుల్లో వేగం పెంచారు. భవన సముదాయాన్ని జీ ప్లస్-2 విధానంలో నిర్మించారు. ఏ, బీ, సీ, డీ అనే నాలుగు బ్లాకులుగా విభజించారు. ఒక్కో బ్లాకులో 20 వరకు కార్యాలయాల చొప్పున మొత్తం 56 ప్రభుత్వ శాఖలకు గదులను ఏర్పాటు చేశారు. పరిపాలనా సౌలభ్యం, ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సమీకృత కలెక్టరేట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అధునాతన సౌకర్యాలు, సకల హంగులతో నూతన కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నది. అన్ని జిల్లాల్లోనూ ఒకే డిజైన్, ప్రభుత్వశాఖల కార్యాలయాలన్నీ ఒకేచోట ఉండేలా సముదాయాలను నిర్మిస్తున్నది. ఇందులో భాగంగా ఖమ్మంలో వైరాప్రధాన రహదారి వీ వెంకటాయపాలెం వద్ద నయా కలెక్టరేట్ నిర్మాణం చేపట్టింది. పనులు ప్రారంభమైనప్పటి నుంచి సమీకృత భవన సముదాయం వేగవంతంగా పూర్తి చేయడంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రత్యేక దృష్టిసారించారు. ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేశారు. పనులు పూర్తయ్యే వరకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కలెక్టర్ వీపీ గౌతమ్ పలుమార్లు నూతన కలెక్టరేట్ భవనం నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు. సత్వరం పనులు పూర్తికావడం కోసం ప్రతి వారం మంత్రి పువ్వాడ పర్యవేక్షించారు.

**మూడు అంతస్తులు.. నాలుగు బ్లాకులు**

ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం ఆకర్షణీయంగా, అద్భుతంగా తయారైంది. దీన్ని జీప్లస్-2 విధానంలో నిర్మించారు. ఏ, బీ, సీ, డీ అనే నాలుగు బ్లాకులుగా విభజన చేశారు. ఒక్కో బ్లాకులో 20 వరకు కార్యాలయాల చొప్పున మొత్తం 56 ప్రభుత్వ శాఖలకు గదులను నిర్మించారు. సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం కోసం 2017 మే 1న ప్రభుత్వం రూ.35.38 కోట్లతో పరిపాలనాపరమైన అనుమతులను ఇచ్చింది. అయితే, కలెక్టర్ భవన నిర్మాణ వ్యయం పెరగడంతో 2020 సెప్టెంబర్‌లో సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ వ్యయాన్ని రూ.53.20కోట్లు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. కలెక్టరేట్ మొత్తం విస్తీర్ణం 1,59,307చదరపు గజాలు ఉంది.ఇందులో గ్రౌండ్‌ఫ్లోర్ 53.900 చదరపు గజాలు మొదటి అంతస్తు 50.874చదరపు గజాలు, రెండో అంతస్తు 54.493 చదరపు గజాల్లో నిర్మించారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో కలెక్టర్ చాంబర్, అదనపు కలెక్టర్ చాంబర్‌లతోపాటు డీఆర్‌వో కార్యాలయాలు నిర్మించారు. 250 మందితో సమావేశం నిర్వహించేలా సమావేశ మందిరం, వీడియో కాన్ఫరెన్స్ హాల్, కలెక్టరేట్ సిబ్బంది గదులు నిర్మించారు. మొదటి అంతస్తులో మంత్రులు, ఉన్నతాధికారులు, స్టేట్ చాంబర్, వీడియో కాన్ఫరెన్స్‌హాల్, వివిధశాఖలకు సంబంధించిన కార్యాలయాలను ఏర్పాటు చేశారు. రెండో అంతస్తులో వీడియోకాన్ఫరెన్స్ హాల్‌తోపాటు పలు శాఖల కార్యాలయాలను నిర్మించారు

### ఖమ్మం కీర్తిని ఖండాంతరాలకు చాటిన

# ఖమ్మం ప్రీమియర్ లీగ్

## కేపీఎల్‌పై ప్రశంసలు కురిపించిన కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ



**ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్**

ఖమ్మం కీర్తిని ఖండాంతరాలకు చాటి చెప్పేలా కేపీఎల్ నిర్వహణను విజయ వంతంగా నిర్వహించడం ఉమ్మడి జిల్లా ప్రజలకు గర్వకారణమని ఏడో డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ కీర్తించారు. ఖమ్మం ప్రీమియర్ లీగ్ ఐదవ రోజు ఆటలను ఏడవ వార్డు కార్పొరేటర్ బిజెపి దొంగల సత్యనారాయణ దొడ్డ అరుణ కొలిపాక శ్రీదేవి బిజెపి సోషల్ మీడియా నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడవ వార్డు కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో సర్దార్ పటేల్ ఖమ్మం ప్రీమియర్ లీగ్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత క్రీడలను ఈ యొక్క కమిటీ ద్వారా నిర్వహించాలని దానికి అవసరమైన సహాయ సహకారాలు మా బిజెపి పార్టీ ద్వారా ఎప్పుడు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు దొడ్డ అరుణ, తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా లీగల్ కో కన్వీనర్ కొలిపాక శ్రీదేవి బిజెపి మహిళా నాయకురాలు నీలిమ, ఖమ్మం ప్రీమియర్ లీగ్ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్, ఖమ్మం ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ నిర్వాహక కార్యదర్శి మహమ్మద్ మతిన్, టోర్నమెంట్ డైరెక్టర్లు ఆర్యన్ సందీప్, నరేష్, ఖమ్మం ప్రీమియర్ లీగ్ నిర్వాహణ కమిటీ సభ్యులు టేబుల్ టెన్నిస్ కోచ్ ఓలేటి సాంబమూర్తి, నిర్వహణ కార్యవర్గ సభ్యులు వెంకటప్రసాద్, సలీం, వీరేష్ గౌడ్ రాజస్థాన్ మార్బల్స్ అధినేత బావారీ గుర్జార్ కార్ ఇన్ అధినేత నసీం, శోభన్ లు పాల్గొన్నారు. అంతకుముందు జరిగిన కార్యక్రమంలో నగర ఏడవ వార్డ్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ శ్రీమతి దొడ్డ అరుణ కొలిపాక శ్రీదేవి నీలిమ, హిమాచల్ ప్రదేశ్ మరియు జమ్మూ అండ్ కాశ్మీర్ జట్ల మధ్య మాచ్ ని టాస్ వేసి ప్రారంభించారు. మొదటిగా జరిగిన మ్యాచ్లో హిమాచల్ ప్రదేశ్ పై జమ్మూ అండ్ కాశ్మీర్ గెలిచింది మొదట బ్యాటింగ్ చేసిన హిమాచల్ ప్రదేశ్ 19.3 ఓవర్లలో 146 పరుగులు చేసి ఆలౌట్ అయింది తర్వాత బ్యాటింగ్ చేసిన జుమ్మూ అండ్ కాశ్మీర్ 17.3 ఓవర్లలో విజయ లక్ష్యాన్ని సాధించారు జమ్మూ కాశ్మీర్ గెలుపులో రాజేందర్ రాజు 62 పరుగులు మూడు వికెట్లు సాధించి విజయంలో కీలకపాత్ర వహించారు. రెండో మ్యాచ్లో ఖమ్మం ప్రీమియర్ లీగ్ జట్టు పైన పంజాబ్ 32 పరుగులు తేడాతో గెలిచింది టి సి ఏ జట్టు టాస్ గెలిచి పంజాబ్ కీ బ్యాటింగ్ ఇచ్చారు. పంజాబ్ బ్యాటింగ్ 111 పరుగులు చేశారు. టీసీఏ జట్టు 79 పరుగులకు ఆల్ ఔట్ అయ్యారు.





# పోడు సాగుదారులకు హక్కుపత్రాలివ్వాలి




**రఘునాథపాలెం, కెరటం న్యూస్**

పోడు సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) రఘునాథ పాలెం మండల కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని గణేశ్వరం గ్రామంలో పోడు భూముల్లో నిలుచొని ప్లేకార్డ్స్ తో నిరసన తెలియజేశారు. అనంతరం ఎస్. నవీన్ రెడ్డి మాట్లాడుతూ సీపీఎం పార్టీ చొరవ మరియు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాల ఫలితంగా దరఖాస్తులు తీసుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములను 2018 వరకు సాగులో ఉన్న వారికి దరఖాస్తు చేసుకున్న వారందరికీ హక్కు కల్పిస్తామని కెసిఆర్ పేర్కొన్నారని గుర్తు చేశారు. సర్వే నిర్వహించి నెలలు గడుస్తున్న నేటికీ హక్కు పత్రాలు ఇవ్వలేదని వారు విమర్శించారు. తక్షణమే సర్వే పూర్తయిన రైతులందరికీ హక్కుపత్రాలు మంజూరు చేసి కేసీఆర్ ప్రభుత్వం మాట నిలుపుకోవాలన్నారు. అనేక సంవత్సరాలుగా పోడు భూమిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న బీసీలకు హక్కు పత్రాలు ఇవ్వాలని అన్నారు. మండలంలో తిరస్కరణకు గురైన దరఖాస్తులను రీ సర్వే నిర్వహించి రైతులకు న్యాయం జరిగేటట్టు చూడాలని వారన్నారు. గ్రామంలో ఉండే గిరిజనులు, పేదలకు, సామూహిక అవసరాల కోసం అటవీ భూములను కేటాయించాలని చట్టం. చెపుతోంది, కానీ అందుకు విరుద్ధంగా ఇంటిస్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్ళకు స్థలాలు ఇవ్వాలని పెట్టుకున్న దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. గిరి వికాస్ కింద హక్కు పత్రాలున్న భూములలో మంజూరైన బోర్లు, విద్యుత్ సౌకర్యాలను సైతం తిరస్కరిస్తున్నారన్నారు. తక్షణమే పోడు భూముల సమస్యకు పరిష్కారం చూపకపోతే భవిష్యత్తులో రైతులందుని కూడా పెట్టి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఇమామ్, సీపీఐ(ఎం) నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, కూచిపూడి నరేష్, తిరుపయ్య, శ్రీనివాస్, వెంకన్న, రామకృష్ణ, భద్రు పాల్గొన్నారు.

### ఈ నెల 18న ఖమ్మంలో

# బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ



**ఖమ్మం, కెరటం న్యూస్**

టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ జాతీయ పార్టీగా మారిన తర్వాత మొట్ట మొదటి సారిగా ఖమ్మంలో ఈ నెల 18 వ తేదీన భారీ బహిరంగ సభ జరగనున్నది. బిఆర్ఎస్ అధినేత సిఎం కేసీఆర్ గారి నిర్ణయం మేరకు ఈ భారీ బహిరంగ సభను ఖమ్మంలో నిర్వహించాలని నిర్ణయించినందుకు ఖమ్మం జిల్లా మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితర కీలక నేతలు సోమవారం నాడు ప్రగతి భవన్ లో అధినేత సిఎం కెసిఆర్ ను కలిసి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధినేతతో సమావేశమైన ఖమ్మం జిల్లా నేతలు బహిరంగ సభను కనీవిని ఎరుగని రీతిలో విజయవంతం చేసేందుకు సంబంధించి చర్చించారు. తెలంగాణలో జరగనున్న మొట్టమొదటి బిఆర్ఎస్ సభను విజయవంతం చేసేందుకు అధినేత సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నేతలకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో.. మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపీ నామా నాగేశ్వర్, బండి పార్థ సారథి రెడ్డి, రావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, తాతా మధు, ఎమ్మెల్యేలు హరిప్రియ నాయక్, రేగా కాంతారావు, కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, లావుడ్యా రాములు నాయక్, ఖమ్మం జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, తదితర నేతలున్నారు.

### ఎస్.ఎఫ్.ఐ, డివైఎఫ్ఐ నాయకుల

# అక్రమ అరెస్టులు దుర్మార్గం

**హైదరాబాద్, కెరటం న్యూస్**

రన్నింగ్ లో క్వాలిఫై అయిన పోలీసు అభ్యర్థులందరికి మెయిన్స్ అర్హత కల్పించాలని కోరుతూ గత రెండు నెలలు నుండి ఆందోళన చేస్తున్న ఎస్.ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల కనీసం ప్రభుత్వం స్పందించడం లేదు. స్పందించాలని కోరుతు ఈరోజు విద్యార్థి, యువజన సంఘాలు ఛలో ప్రగతిభవన్ కార్యక్రమానికి పిలుపు నివ్వడం జరిగింది. ఈ సందర్భంగా అర్ధరాత్రి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకత్వాని అక్రమంగా హైదరాబాద్ రాకుండా ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య ఒక్క ప్రక్క యేళ్ళుగా నోటిఫికేషన్ కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. పాత పద్ధతులలో ఈవెంట్స్ నిర్వహించకపోవడం, రన్నింగ్ క్వాలిఫై అయినా ప్రధాన పరీక్ష కు అనుమతించక పోవడం లాంటి చర్యలు వల్లన చాలా మంది నిరుద్యోగులు తమ జీవితాలను నష్టపోతున్నారు. ఈరోజు మంచిర్యాల జిల్లాలో పుప్పాల రవికుమార్ అనే అభ్యర్థి ఆత్మహత్య చేసుకుని. చనిపోయారు.తక్షణమే రాష్ట్ర హెంమంత్రి,పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్, డిజిపి తక్షణమే అభ్యర్థులతో చర్చలు జరిపి వారికి న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. అక్రమంగా రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన విద్యార్థి నాయకులను, ప్రగతి భవన్ ముట్టడిలో అరెస్ట్ అయిన వారిని తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది.

### శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో

# నేడు మెగా సెమినార్

**వనం నాగయ్య, కెరటం న్యూస్**



రియల్ ఎస్టేట్ రంగంలో దిగ్గజ సంస్థగా విరాజిల్లుతున్న శ్రీబాలాజీ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో నేడు (10జనవరి 2023) ఉదయం 10గంటలకు ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో మెగా సెమినార్ నిర్వహణకు భారీ ఏర్పాట్లు పూర్తిచేశారు. నేడు జరుగబోయే సెమినార్‌కు ప్రతీ ఒక్కరూ తమ సకుటుంబ సమేతంగా హాజరు కావాలని శ్రీబాలాజీ ఎస్టేట్స్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రవి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సెమినార్‌లో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్‌లు గంపా నాగేశ్వర్ రావు, వేణు భగవాన్ హాజర వుతారని వత్సవాయి రవి తెలిపారు. ప్రధానంగా రియల్ ఎస్టేట్‌లో రాణించాలంటే అనుసరించాల్సిన మెలకువలు, నేర్పుతారని అన్నారు. జీవితం లో ఎదగాలంటే ఎలా కృషి చెయ్యాలో టెక్నిక్స్ నేర్పిస్తారని అన్నారు. కాబట్టి ఔత్సాహికులు తమ కుటుంబ సభ్యులతో ఈ సెమినార్‌కి అటెండ్ కావాలని ఆహ్వానించారు. మీరు జీవితంలో ఎన్నో ఉన్నత శిఖరాలను అందుకోవాలని మనస్ఫూర్తిగా దేవుడ్ని కోరుకుం టున్నానని వత్సవాయి రవి ఆకాంక్షించారు. సెమినార్‌లో అనేక విషయాలు తెలుగుసుకునే అవకాశం ఉందన్నారు. తప్పకుండా హాజరై మెలకువలు తెలుసుకోవాలన్నారు.